77113

# విజయలక్ష్మి మురళీధర్

# బలి

రాత్రి ఒంటిగంట కావొస్తోంది.

అటువైపుకి ఒత్తిగిలబోతున్న రామారావు దృష్టి ఇంకా మేల్కొనే వున్న సుమతి మీద పడింది.

ఆశ్చర్యంతో అలాగే ఆమెని చూస్తూవుండిపోయాడు.

నుదుటిమీది ముడతలు ఆమె ఎంత తీవ్రంగా ఆలోచిస్తోందో తెలుపుతున్నాయి.

"సుమతీ ఇంకా ఏమిటాలోచిస్తున్నావు?" కొంచెం విసుగు చోటుచేసుకుంది అతని కంఠంలో.

నిదానంగా అతనివైపుకి తిరిగింది. ఆ బెడ్‌లైట్ కాంతిలో అలసిన ఆమె ముఖం చూసేసరికి జాలేసిందతనికి.

మీకర్థంకాదులెండి అన్నట్లుగా చూసి తల తిప్పుకుంది.

మెల్లిగా ఆమె వైపుకి జరిగి భుజాలమీద చేతులు వేశాడు రామారావు.

ఆమె తలపట్టుకు కూర్చుంది.

"మరీ అంత సీరియస్‌గా తీసుకోవద్దు. ఇవన్నీ మామూలే!"

"ఏమిటి మామూలు? పసిపిల్లలమీద రాక్షసత్వాన్ని ప్రదర్శించడమా!" సర్రుమని జవాబిచ్చింది.

తనతోపాటూ అతనూ ఫీలవుతే తన వేదన తగ్గేదేమో! కానీ అతని మాటలు ఇంకా మనస్తాపాన్ని పెంచుతున్నాయి.

ఆమె మనోస్థితిని బాగా అర్థంచేసుకున్నవాడు కాబట్టి ఆమెనింక పలకరించే ప్రయత్నం చేయకుండా దూరంగా జరిగాడు.

**తలతిప్పిన సుమతి, రామారావు కి దగ్గరగా జరిగి పడుకుంది. ఆమెని చుట్టిన అతని చేతులు ఆమె గుండెల్లో రేగిన మంటల్ని కొంత చల్లబరిచాయి. నిద్రపోతున్న తన ఎనిమిదేళ్ళ కొడుకు ముఖాన్ని తనివితీర చూసింది......**

సుమతి అంతగా మధనపడటానికి కారణం ఆరోజు సాయంత్రం జరిగిన సంఘటనే.

ఆరోజు సాయంత్రం పక్కింటినుంచి వారబ్బాయి కిరణ్ అరుపులు వినిపించాయి. చేస్తున్న పనినాపి ఏం జరిగిందోనన్న గాభరాతో పరిగెత్తింది.

కిరణ్ వాళ్ళ నాన్న కాళ్ళు పట్టుకుని వద్దు నాన్నా వద్దు అని ఏడుస్తున్నాడు. ఏడుపాపడంలేదు. వాళ్ళ నాన్నని వదలనివ్వడం లేదు.

అయోమయంగా చూస్తున్న సుమతికి" చూడండి. స్కూల్లో ఎన్ని దెబ్బలు తినివచ్చాడో" అంటూ ఏడవ తరగతి చదువుతున్న వాళ్ళబ్బాయిని నిల్చోబెట్టి వీపుమీద వాతలు చూపించింది వాళ్ళమ్మ.

అదిరిపోయింది సుమతికి.

అసలే తెల్లటి రంగుకల పిల్లవాడు. వీపుమీద వెదురుకర్రతో కొట్టిన చారలు పదిదాకా అతి దారుణంగా కనిపించాయి.

"అంతటి శిక్ష పడేంత అల్లరిచేసే పిల్లవాడు కాదే!"

"అదేనమ్మా మంచినీళ్ళు తాగడానికి వెడుతుంటే దారిలో లెక్కల టీచరు కనిపించిందట. విష్ చేయలేదని రూమ్‌కి పిలిపించి ఈ పనిచేసింది మహాతల్లి"

"కంప్లెయింట్ ఇవ్వలేదా!" ఆవేదనతో అడిగింది.

"అదుగో ఆ గొడవ అందుకే! కంప్లెయింట్ చేస్తే మార్కులు తక్కువిస్తుందని గొడవ పెడుతున్నాడు..."

ఆమె మాతృక్షోభ ఆగక కన్నీటిధారగా పొంగింది.

ఆ క్షోభ ఇంకెవరికి అర్థమవుతుంది?

ఇంకో తల్లికి తప్ప!

మన పిల్లవాడికి దెబ్బలు పడితే మనం అంత బాధపడాలి గాని నువ్వెందుకంత మనసు పాడుచేసుకుంటావు అంటాడు రామారావు.

అంత స్వార్థం పనికిరాదు. అందరు పిల్లలూ మన పిల్లలాటివారు కాదా అని వాదిస్తుంది సుమతి.

తల తిప్పిన సుమతి, రామారావు ఇంకా తననే చూస్తూ వుండటంతో ఏమనుకుందో ఏమో! అతనికి దగ్గరగా జరిగి పడుకుంది.

ఆమెని చుట్టిన అతని చేతులు ఆమె గుండెల్లో రేగిన మంటల్ని కొంత చల్లబరిచాయి.

పిల్లలూ దేవుడూ చల్లనివారే కల్లకపట మెరుగనీ కరుణామయులే.... పాట ఎంతో శ్రావ్యంగా వినిపిస్తోంది రేడియోలోంచి.

బాబీని నిద్రలేపడానికి వచ్చింది సుమతి.

ఏ కల్లకపట మెరుగనట్లుగ, ఈ లోకం తెలియనట్లుగా నిద్రపోతున్న తన ఎనిమిదేళ్ళ కొడుకు ముఖాన్ని తనివితీరా తన్మయత్వంతో చూసింది.

దగ్గరగా వచ్చి మంచంమీద కూర్చుంది.

ఎంత అమాయకంగా వుంది ముఖం.

ఎంత ముద్దొస్తున్నాడు!

ఎంత అపురూపమైన వరం ఈ మాతృత్వం!

ఈ మాతృప్రేమకి సాటి ఇంకేదైనా వుందా లోకంలో!

పేగుతెంచుకుని పుట్టిన ప్రతి బిడ్డకీ తన తల్లితో వున్న బంధం ఎంత గట్టిది!

బిడ్డ పెరగడానికి వేసే ప్రతి అడుగూ తల్లి అండమీ ఆధారపడి వుంది.

మూడేళ్ళదాకా ఒక్క నిమిషం కూడా ఎడబాటు లేక కలిసిమెలిసి ఒకరి ఎదలో ఇంకొకరు వుండే భాగ్యం ఈ బంధానికే దక్కింది.

అవును మూడేళ్ళు!

మూడేళ్ళ తరువాత తన బిడ్డని సంఘానికి అప్పజెప్పే బాధ్యత కూడా వుంది ఆమె మీద.

వారిద్దరికీ ఎడబాటు పిల్లలని స్కూల్లో చేర్పించే సమయంలో కలుగుతుంది.

తన ప్రేమని, తన ప్రాణాన్ని, తన వూపిరిని మొట్టమొదటిసారిగా బుల్లిబుల్లి అడుగులు వేయిస్తూ స్కూలుకి తీసుకెడుతుంది. కళ్ళు చెమ్మగిల్లుతుండగా అక్కడి యాజమాన్యానికీ, టీచర్లకీ అప్పజెబుతుంది ప్రతి తల్లీ.

తన అణువు ఒకటి ఒంటరిగా క్లాసురూములో తన కోసం ఎంత బెంగపెట్టుకుందో అనుకుని తల్లడిల్లిపోతుంది మాతృ హృదయం....

తన బిడ్డ భవిష్యత్తు కోసం గుండెని రాయి చేసుకుని తన వాతావరణానికి అలవాటు పడటానికే సహాయం చేస్తుంది తనయుడికి తల్లి.

సుమతి మాత్రం ఇప్పటికీ అలాగే బాధపడుతూ వుంటుంది.

అది ఎవరికీ కనబడదు.

రోజులో ఎక్కువ భాగం తనకి దూరంగానే వుంటాడు తన ఒక్కగానొక్క కొడుకు.

ఆర్ద్రతతో పెల్లుబికింది ప్రేమ. నిద్రలేపడానికి తమ బుగ్గలతో బాబి బుగ్గల్ని నిమిరింది.

"పండూ, బాబీ నా కన్నా... కన్నపండూ, లేమ్మా... స్కూలుకి టయిమవుతోంది."

కళ్ళు తెరిచాడు బాబీ.

తల్లిని చూసి నిద్రమత్తులోనే చిరునవ్వు నవ్వాడు.

ఆ నవ్వు సుమతికి ఎదలో పూవులని వెదజల్లినట్లే అవుతుంది.

తన కొడుకు ప్రతిరోజూ ఆహ్లాదంగా మొదలవ్వాలన్నది ఆమె కోరిక.

తన కొడుకు ఎప్పుడూ నవ్వుతూ వుండాలి. ఏ బాధలూ తెలియకూడదు.

ఏ తల్లి కోరుకోదలా!

కానీ ఆ తల్లి కోరిక నిజంగా నెరవేరుతుందా!

ఎంతో నమ్మకంతో తమ బిడ్డల్ని స్కూళ్ళకి అప్పచెబుతారు.

మరి వాళ్ళ నమ్మకం వమ్ము కాకుండానే వుంటోందా!

* * *

ఆరోజు స్కూలయిపోయాక పిల్లలందరూ స్కూలు

బస్సుకోసం ఎదురుచూస్తూ ఆవరణలో కూర్చున్నారు.

మరీ చిన్నపిల్లలు పరుగెత్తి ఆడుకుంటున్నారు.

మరీ పెద్దపిల్లలు ఏదో సీరియస్‌గా డిస్కస్ చేసుకుంటున్నారు.

మిగతావారు గుంపుగా కూర్చుని మాట్లాడుకుంటున్నారు.

ఎవరో పిల్లాడు ఏదో జోకు వేసినట్లున్నాడు.

గొల్లుమని నవ్వారు పిల్లలందరూ!

స్వచ్ఛమైన హృదయాలనుంచి విరజిమ్ముతున్న ఆ స్వచ్ఛమైన నవ్వులకి ప్రకృతి పులకరించింది.

ఆనందాతిరేకంతో మునిగివున్న ఆ పిల్లలు ముందుగా చూసుకోలేదు వారి పెద్దసారు వచ్చి అక్కడ నిల్చున్నట్లు.

ఆయనక్కడ చూసిన వారి నవ్వులు ఠక్కున ఆగిపోయాయి.

ఆయన కళ్ళల్లో నిప్పులు చెరుగుతున్నాయి.


చేతిలో వున్న వెదురుకర్ర పిల్లలని భయపెట్టింది.

ఆ వెదురుకర్ర మహిమ వారికి తెలియనిదికాదు.

ఆ వెదురుకర్ర భయంతోనే స్కూల్లో కిక్కురుమనకుండా రోజంతా గడిపేస్తారు.

లోకంలోని డిసిప్లిన్ అంతా తన సొత్తు అన్నట్లుండే ఆయన అందర్నీ లైనుగా నిల్చోబెట్టాడు.

"వై ఆర్ యు మేకింగ్ నాయిస్?"



అంతే అందర్నీ చేతులు చాచమన్నాడు.

అమాయకమైన మూడేళ్ళ పిల్లల దగ్గరనుం

ఆత్మాభిమానంకల హైస్కూలు పిల్లల వరకు అందరినీ

కర్రతో ఫెళ్ళున కొట్టాడు.

ఆ పిల్లలందరూ తన అధికార

ప్రదర్శించుకునేందుకు పనికివచ్చే సాధనాలు.

ఎంత ఎక్కువ పనిష్మెంటు ఇస్తేఅంత ఎక్కు

డిసిప్లిన్ మెయింటెయిన్ చేస్తున్నట్లు అనుకుంటాడాయన.

స్నేహపూర్వకంగా కూడా డిసిప్లిన్ మెయిన్‌టెయిన్ చేయవచ్చని ఆ మూర్ఖుడికి తెలియదు.

ఆ దెబ్బలు వారి వంటికి తగలలేదు.

హృదయంమీద పడ్డాయి.

ఆ గాయాలు ఏనాటికీ మానవని ఆ మాస్టరుకి తెలియదు.

ఎందుకు తెలియదు!

తెలుసుకోవచ్చు!

తెలుసుకునే ప్రయత్నం చేయడు!

బాబీ మాత్రం జరిగిందాని గురించి ఇంట్లో ఏమీ చెప్పలేదు.

రాత్రి భోజనాల టయిములో ఒక్కముద్దకూడా నోట్లో పెట్టకుండా కూర్చున్నాడు.

దాన్ని గమనించిన సుమతి "ఏం నాన్నా అన్నం తినడంలేదు" అడిగింది.

"ఏం లేదు మమ్మీ..." తడబడ్డాడు కాని తినలేకపోతున్నాడు.

ఎందుకో అనుమానం వచ్చి వాడి అరచేతిని గబుక్కున లాక్కుని చూసింది.

వేదురుకర్రి వారలతో బాటూ అంతెత్తున ఎర్రగా వాచిపోయి వుంది చేయి.

అప్పటికే బాబీ కళ్ళలో నీళ్ళు నిండుకున్నాయి.

"నేనేం చేయలేదు మమ్మీ..." ఇంక మాట బయటికి రాలేదు. కుళ్ళికుళ్ళి ఏడ్చాడు ఏమీ చెప్పలేక.

గబుక్కున బెడ్‌రూమ్‌లోకి వెళ్ళి ఏడుస్తున్నాడు.

స్థబ్దుగా కూర్చుండిపోయింది సుమతి.

తనేనాడు తన పిల్లతండ్రిని తిట్టలేదు, కొట్టలేదు. ఒక వేళ ఆ ప్రయత్నం చేసినా వణికిపోతాడు.

తమ కన్నతండ్రిని కొట్టే హక్కు ఇంకొకరికి ఎవ రిచ్చారు.

అప్పటికే రామారావు గదిలో బుజ్జగిస్తున్నాడు. వాళ్ళ నాన్నని పట్టుకుని వెక్కివెక్కి ఏడుస్తున్నాడు.

ఆ ఏడుపులోనే మెల్లిమెల్లిగా జరిగిందిచెప్పాడు.

మనసంతా వికలమయిపోయింది.

వాడిని గుండెల కదుముకుంది. ఎంత ఓదార్చినా వాడికది తీరని బాధ.

మర్నాటికి బాబీకి జ్వరం వచ్చింది.

ఒక తల్లిగా తను చేయవలసిందేమిటి!

జరిగినది చెబితే ఆ ప్రిన్సిపాల్ ఇకముందయినా వేరెవరినీ పనిష్ చేయకుండా వుంటాడనుకుంది.

అనుకున్నదే తడవు స్కూలుకి బయలుదేరింది.

* * *

స్కూలు గేటుదగ్గర చౌకీదారు లోపలికి వెళ్ళనివ్వలేదు.

అర్జంటుగా కలవాలంటూ ఓ చిట్టీని రాసి పంపింది.

అప్పుడు లోపలికి వెళ్ళనిచ్చాడు వాడు.

ఆఫీసు రూమువైపుకి వెడుతుండగా ఓ చిన్నపిల్లవాడు ఎండలో ఒంగి నిల్చోడం కనిపించింది. అతని పక్కనే ఇంకో ఇద్దరు మరీ చిన్నపిల్లలు కూడా వంగి వున్నారు. బహుశా నర్సరీ పిల్లలనుకుంటా. ఎండ మండిపోతోంది.

ఆ ఎర్రటి ఎండలో అలా నిలబెట్టారంటే అది పనిష్మెంటే.

"ఏం బాబూ ఎందుకిచ్చారు పనిష్మెంటు?" కొంచెం పెద్దగా వున్న పిల్లాడిని అడిగింది.

తలెత్తాడు. అమాయకంగా వున్నాడు.

"ఫీజుకట్టడానికి ఈరోజే లాస్ట్‌డేట్ అంటే. మా నాన్న బ్యాంకునుంచి డబ్బులు తీసుకుని రేపు డబ్బు కడతానన్నాడు".

"మరి వీళ్ళు?"

"వీడేమో సాక్స్ తడిగా వున్నాయని వేరే రంగు సాక్స్ వేసుకొచ్చాడు. వాడేమో అమ్మకావాలి అని ఏడిచాడు. అందుకే నిల్చోబెట్టారు."

లేచి నిటారుగా నిల్చున్న ఆ పిల్లలిద్దరూ ముద్దొస్తున్నారు.


జాలిగా చూశారు సుమతివైపు.

అక్కున చేర్చుకోవాలనిపించింది.

ఆ ఎండకి బుగ్గలు కందిపోయి వున్నాయి వారికి.

అమ్మా అమ్మా అంటూ అందర్లోకి చిన్నవాడు మళ్ళీ ఏడుపు లంకించుకున్నాడు.

నిజంగా ఆ పిల్లవాడి తల్లికి ఆ ఏడుపు వినిపిస్తే గిలగిల్లాడిపోదూ!



ముగ్గు —బలిదుపల్లి శాయిలీల
(మహబూబ్‌నగర్)

"వాట్ హాపెండ్, వాట్ హాపెండ్, మైలెవ్స్" అంటూ పరుగెత్తుకొచ్చింది కొంచెం ప్రక్కగా నున్న ఓ టీచరు.

"ఐ థింక్ దిసీజ్ టూమచ్" నిలదీసినట్లుగా అంది సుమతి.

ఓసారి ఎగాదిగా చూసిందామె సుమతిని. నువ్వెవత్తివి అడగడానికి అన్నట్లున్నాయి ఆ చూపులు.

"నువ్వూ ఓ ఆడదానివే. బహుశ నీకూ పిల్లలు వుండివుంటారు. నిజంగా నువ్వే ఓ తల్లివయితే కనీసం మంచినీళ్ళు కూడా ఇవ్వకుండా ఇంకో తల్లి పిల్లలని ఇలా నిల్చోబెడతావా? దిసీజ్ టూ మచ్" తనని తను కంట్రోలు చేసుకోలేకపోయింది సుమతి.

ఉద్రేకంతో వెళ్ళిపోయింది.

వున్న టీచర్లందరిలోకీ అతి స్ట్రిక్ట్ టీచరుగా పేరు తెచ్చుకుని ప్రిన్సిపాల్ అభినందనలు అందుకున్న ఆ టీచరుని ఏ తల్లీ ఇంతవరకూ అలా నిలదీయలేదు.

ప్రిన్సిపాల్ రాకకోసం ఓ గంట వెయిట్ చేశాకగాని సుమతికి ఆయన్ని కలిసే ఛాన్స్ రాలేదు.

"గుడ్‌మార్నింగ్" అంది లోపలికెళ్ళగానే ఓ పక్కన మండిపోతుండగా!


"ఎస్ వాటీజ్ ది మేటర్?" కనీసం కూర్చోమని కూడా అనని ఆ ప్రిన్సిపాల్ సంస్కారానికి జోహార్లు అనుకుంది మనసులో.

ఓ పేరెంటుకి మర్యాద ఇవ్వలేని ఇన్‌స్టిట్యూషన్స్‌కి తమ పిల్లలు ఏదో నేర్చుకుంటారని పంపుతాం. ఎంత ఫూలిష్!

జరిగిన బస్సు ఇన్సిడెంట్ గురించి చెప్పింది. పిల్లవాడు ఎలా బాధపడ్డదీ చెప్పింది.

"సర్ ఇకముందు వారి తప్పేమి లేకుండా అంత సివియర్‌గా పనిష్మెంటు ఇవ్వవద్దని రిక్వెస్టు చేయడానికి వ

**పొరబాటు**





**కాపీ**

"పరీక్షల్లో కాపీ కొడుతూ పట్టుబడ్డావా? ఛీ సిగ్గులేదూ?" కొడుకుని కేకలేశాడు రచయిత కాపీనాథ్.

"ఇంగ్లీషు నవల్లు కాపీ కొట్టే మీరు నన్ను అనేందుకు అర్హులుకాదు నాన్నా" చాలా కూల్‌గా జవాబిచ్చాడు కుమారరత్నం.

—ఎం. నరసింహారావు (ఏలూరు)

...వ్వాను" అంటూ ముగించింది.

"సో.. వాట్.. మేము చాలా డిసిప్లిన్డ్‌గా వుంటాము. అందరికీ తెలుసు. మీలాగ మిగతా పిల్లలు తల్లితండ్రులెవరూ రాలేదే! మీరొక్కరే వచ్చారు కాబట్టి మీ పిల్లాడిలోనే ఏదో వీక్‌నెస్ వుంది. మా పద్ధతులు మేము మార్చుకోం"

ఆ జవాబుకి వళ్ళు మండిపోయింది.

ఏమిట్రా నీ బోడి పద్ధతి. పిల్లల్ని పశువుల్లా మాడ్డమా అని నిలదీయాలని వుంది.

ఆ ప్రిన్సిపాల్ గొంతు నులిమేయాలని వుంది.

దుఃఖం, ఆవేశం, ఆవేదనా ఎగసెగసి పడుతుండగా ఆ మూర్ఖుడితో మాట్లాడటానికి అసహ్యం వేసి విసురుగా బయటికి వచ్చేసింది.

* * *

సుమతికి మనసంతా చికాకుగా వుంది.

పిల్లలు సున్నిత హృదయులు, ఇప్పుడేవి ముద్రపడితే వారి హృదయాల్లో అవి శాశ్వతంగా వుండిపోతాయి.

ఈ పనిష్మెంటులు ఇవ్వడం ఏ రకంగా పిల్లల మనోవికాసానికి పనికివస్తుంది!

జీవితం చాలా పెద్దది. పిల్లలెపుడూ మొదటి దశలోనే వుంటారు. అలాటిది ఆ దశలోనే వారి జీవితం భయాందోళనలతో మొదలైతే, వారు ఆహ్లాదకరమైన వాతావరణంలో పెరగకపోతే ఎలా! వారు మంచిపౌరులు కావాలంటే, ప్రేమ, సామరస్యత లాటి సాధనాలని టీచర్లు ఉపయోగించాలి కానీ ఇలా గుడ్లెర్రిచేసి, వెదురుకర్రలు చూపించి భయపడేట్లు చేయడం ఏరకంగా పిల్లల భవిష్యత్తుకి ఉపయోగపడుతుంది!

వెంటనే మిసెస్ వర్మకి ఫోనుచేసింది సుమతి. సంగతంతా చెప్పింది.

"మాదు సుమతీ నువ్విపుడు చెప్పిన విషయాలు నీకేకాదు, ప్రతి పేరెంటుకీ తెలుసు. తమ పిల్లలు ఎలా సఫరవుతున్నారన్నది కూడా తెలుసు. చాలామంది పిల్లలు స్కూళ్ళకి ఎంతోఅయిష్టంగా జైలుకి వెడుతున్నట్లే వెడతారు. నిజంగా ఇది స్కూళ్ళ అథారిటీస్‌కి అవమానకరం.

కంప్లెయింట్ చేస్తే పిల్లలమీద కక్ష తీర్చుకుంటారు. మార్కులు తక్కువేస్తారన్నది పచ్చి నిజం. ఎవరు భయపడరు చెప్పు!"

ఒక్క మిసెస్ వర్మాయే కాదు. అ, ఆలు సరిగ్గా రాలేదన్న కోపంతో ఓసారి శిరీషే వాళ్ళ టీచరు పలకని నెత్తిమీద వేసికొడితే లబోదిబోమని ఏడ్చిన శిరీషా వాళ్ళమ్మగానీ —

హోంవర్క్ చేయలేదని, 'ఈ రోజు నీకు తిండిలేదు ఫో' అంటూ లంచ్ బాక్సుని టీచరు లాగేసుకుంటే ఆకలికి మలమలా మాడి వెర్రిగా నాగేష్ ఏడిస్తే తల్లడిల్లిపోయిన నాగేష్ తల్లిగానీ —

ఎప్పుడూ నవ్వుతూ వుండే అలవాటున్న సంజయ్‌ని, ఓసారి వాళ్ళ టీచరు చిరునవ్వు నవ్వుతుంటే పిలిచి, పాఠం వినకుండా ఎందుకు నవ్వుతున్నావు అని చెంపదెబ్బ కొడితే విలవిల్లాడిపోయిన సంజయ్‌వాళ్ళ తల్లిగానీ —

స్కూలుకి ఆలస్యంగా వెళ్ళగా రోజంతా ఎండలో నిల్చోబెట్టింది బృందాని వాళ్ళ టీచరు. అప్పుడు విపరీతంగా బాధపడిపోయిన బృందావాళ్ళ తల్లిగానీ — ఇంకా సుమతి సంప్రదించిన ఎంతోమంది తల్లులు ఎవరూ స్కూలు యాజమాన్యాన్ని హెచ్చరించడానికి ముందుకి రాలేదు.

అందుకే మనుషుల తత్వాలని నిందిస్తూ నిద్రలేని రాత్రులు గడిపింది సుమతి.

"సుమతీ నువ్వు ఒకే యాంగిల్‌లో కాకుండా అన్ని యాంగిల్స్‌లో ఆలోచించు. నిజంగా కంప్లెయింట్ ఇచ్చారే అనుకో, ఇష్టం లేకపోతే మీ పిల్లలని మా బడిలోంచి తీసేయండి అంటారు.

నిజంగా అది సాధ్యమా!

ఒకసారి డొనేషన్లకీ! ఫీజులకీ, యూనిఫారాలకీ విరివిగా ఖర్చుపెట్టాక, మళ్ళీ ఇంకోచోట పెద్దఎత్తున డొనేషన్లు కట్టుకునే స్థోమత ఎవరికుంటుంది? ఒకవేళ కట్టడానికి రెడీగా వున్నా ఈ కాంపిటీషన్‌లో తమ పిల్లలకీ మళ్ళీ కొత్తచోట సీటు దొరుకుతుందో లేదోనన్న ఆందోళన వుంటుంది. మనమైనా అంతేకదా!" రామారావు నచ్చచెప్పాడు సుమతికి.

"బట్ దిస్ ఈజ్ ఎక్స్‌ప్లాయిటేషన్ బ్లాక్‌మెయిలింగ్" ఆవేశంతో అంది.

"మనమలా గొంతుచించుకున్నంత మాత్రాన ఎవరూ మారిపోరు. ఈ ప్రపంచమే ఆ సూత్రాల మీద నడుస్తుంది. మనలాంటివారు వీటిమధ్య పడి నలిగిపోతున్నాం. నలుగురితో పాటూ నారాయణ అంటూ బతికేయాలి."

"కానీ నా బాబు అలా అవడం నాకిష్టంలేదండీ."

"పిచ్చి సుమతీ! నేననుకోవడం మనం బాబీని సరిగ్గా పెంచడంలేదేమోనని".

ఆశ్చర్యంగా తలెత్తింది.

"మనమెప్పుడూ, మన బాబీకి మంచినే బోధిస్తున్నాం. ఈ లోకంలో మంచి మాత్రమే వుంటుంది అని చెప్పి మోసం చేస్తున్నాం అలా పెరిగే బాబీ పెద్దయ్యాక ఏనాడైనా మనం చెప్పినదానికి విరుద్ధంగా వున్నదానిని చూశాడనుకో, మనిషి తల్లకిందులయిపోగలడు..."

"అర్థం అయింది. మీరింకేం చెప్పఖర్లేదు. ఈ లోకంలో చెడుకూడా వుంది. మీ టీచర్లుగానీ, ప్రిన్సిపాల్‌గానీ ఏనాడైనా కోప్పడితే భయపడకమ్మా అని నచ్చచెప్పాలి అంతేగా! ఎంత ఖర్మ వచ్చిపడిందండీ!" తల పట్టుకుని కూర్చుంది.

* * *

"బాబీ ఇదేంటమ్మా ఈ సారి ఫీజు ఏకంగా ముప్ఫయి రూపాయలు పెరిగింది! ఫీకార్డు వుంది కానీ రశీదేదీ?"

"ఏమో మమ్మీ రశీదు కావాలంటే స్కూలుకి వస్తే ఇస్తారుట" హడావుడిగా స్కూలుకి వెళ్ళిపోతూ అన్నాడు బాబీ.

"ఏవండీ రశీదు ఇవ్వకుండా జీతాలు పెంచడం ఎక్కడైన విన్నారా?"

"సర్లే ఇలాంటి వ్యాపార విషయాలు ఎవరికి తెలియనివీ!" టై కట్టుకుంటూ నిర్లక్ష్యంగా అన్నాడు రామారావు.

"ఏముందీ వెళ్ళి అడిగితే బిల్డింగ్ ఫండ్ కోసం

త్వరలో

# మరణ వాంగ్మూలం

—నూకల సీతారామరావ్

తీసుకున్నాం. అనో ఇంకేదో సిల్లీ కారణం చెబుతాడు.''

''మనమంటే కట్టగలం. సామాన్యుల మాటేమిటి?''

''అందరి గురించి నీ కెందుకు తల్లీ!'' అనవసరంగా బుర్రపాడు చేసుకుంటావు''

''కంప్లెయింట్ ఇస్తాను'' వెళ్ళిపోతున్న రామారావుకి చెప్పింది.

వెంటనే డి.ఇ.ఓ. ఆఫీసుకి ఓ ఉత్తరం రాసేసింది సుమతి. ఫలానా స్కూలువాళ్ళు రశీదులు లేకుండా జీతాలు ఎక్కువ తీసుకుంటున్నారని రాసి పోస్టు చేసేసింది.

కానీ ఆమెకేం తెలుసు!

స్కూలుకి రికగ్నిషన్ ఇవ్వడం దగ్గరనుంచి మిగతా అన్ని సౌకర్యాలు కల్పించడం ఆ అధికారే చేశాడని!

ఆమెకేం తెలుసు ప్రతిరోజూ ఆ అధికారీ ఈ ప్రిన్సిపాల్, రోజూ కలిసి పార్టీలు చేసుకుంటూ ఉంటారని.

ఆమెకేం తెలుసు ఫలానా పిల్లాడి తల్లి, మిసెస్ రామారావు కంప్లెయింట్ ఇచ్చినట్టుగా ఆ ప్రిన్సిపాల్‌కి ఓ గంటలోపలే తెలిసిపోయిందని!

* * * *

అయిదవ తరగతిలో పిల్లలు గొడవ వినిపించి అక్కడే దగ్గరలో పచార్లు చేస్తున్న ప్రిన్సిపాల్ అక్కడ అడుగు పెట్టాడు.

అప్పటిదాకా అల్లరిచేస్తున్న పిల్లలందరూ ఎక్కడివారక్కడ సెటిలైపోయారు.

క్లాసుకి మానిటరైన బాబీ, టీచరువచ్చేలోపల అల్లరిచేస్తున్న పిల్లలని కంట్రోలు చేద్దామని విడిగా నిల్చున్నాడు.

''వాటీజ్ గోయింగ్ ఆన్?'' క్శ్వైరిచేశాడాయన.

జరిగినది చెప్పడానికి కూడా భయమేసింది బాబీకి ఆయన్ను చూసేసరికి.

''వాటీజ్ యువర్ నేమ్?''

చెప్పాడు బాబీ.

అంతే!!

ఆయన వళ్ళంతా జ్వాలలు పాకాయి.

ఆ పిల్లవాడి తల్లే తనమీదా, తన స్కూలుమీదా కంప్లెయింట్ ఇచ్చిందన్న సంగతి మరీమరీ గుర్తుకి వచ్చి ప్రతీకారం భగ్గుమంది.

వేటాడగా, వేటాడగా, చేతికి చిక్కిన లేడిపిల్లలా కనిపించాడు బాబీ.

ఆయన తీవ్రమైన చూపులకి బాబీయేకాదు మిగతా పిల్లలు కూడా జడుసుకున్నారు.

మెల్లమెల్లిగా బాబీ వైపుకి కదిలాడు.

బాబీ కూడా మెల్లిగా గోడవైపుకి వెనక్కి జరిగాడు.

తన తప్పేమిటో తెలియలేదు బాబీకి.

కసాయివాడు గొర్రెపిల్ల మెడమీద వేయబోయే వేటు కోసం ఎదురుచూస్తున్నట్లున్నారు మిగతా పిల్లలు.

ఆ పిల్లాడిని కొట్టడానికి లేచిన వెదురుకర్ర ఇంకా బాబీకి తగలనైనా లేదు.

బాబీ బిర్రబిగుసుకుపోయాడు.

గాలి స్తంభించిపోయింది.

ఏనాడూ ఎదుటివారిని నొప్పించి ఎరగడు.

ఏనాడూ కష్టం తెలియకుండా పెరిగినవాడు.

ఇంకా లోకం అంటే ఏమిటో తెలియనివాడు.

ఏనాడూ కన్నవారితో దెబ్బలు తినలేదు.

ఏనాడూ దెబ్బలు తినేంత తప్పుచేయలేదు!

అందుకే

బాబీ గుండె ఆగిపోయింది!!

* * *



చిత్రం — మారేమండ శ్రీనివాసరావు (శ్రీశైలం)

ఈ విషయం దాగేది కాదు.

అలాఅలా ఊరంతా పాక్కిపోయింది.

ఓ కిరాతకులు ఎలా ఓ అమాయకుడైన పసివాడి ప్రాణాలు తీసినదీ నిమిషాలమీద అందరికీ తెలిసిపోయింది.

సంగతి తెలుసుకున్న సుమతి పరుగుపరుగున స్కూలుకి చేరుకుంది.

వెనక రామారావు పరిగెత్తాడు.

వారిద్దరి వెనకా ఊరుఊరంతా ప్రతీ బిడ్డ తల్లిదండ్రులు వెర్రిఆవేశంతో పరిగెత్తారు.

నిర్జీవంగా పడివున్న కొడుకుని చూసేసరికి ఆమె స్థంభించిపోయింది.

అమ్మా అంటూ తనని చిన్నారి చేతుల్తో చుట్టేసే చిట్టితండ్రి ఇకలేదు.

ఆమె కంటిలో నీరు లేదు.

ఆమెలో చలనం లేదు.

ఇంకెందుకీ బతుకు!

విడిపోయిన జుట్టుతో శోకమూర్తిలా వున్న ఆమె కడుపుకోత గురించి ఇంకెవరికి తెలుస్తుంది!

ఇంకో తల్లికి తప్ప?

అందుకే తల్లులందరూ, ఆ ప్రిన్సిపాల్ రక్తాన్ని కళ్ళచూడ్డానికి ముందుకురికారు.

అంతదాకా తన స్వార్థం కోసం కాకుండా మిగత పిల్లల గురించి ఆలోచించి విద్యా సంస్థల్లో మార్పు తెద్దాం రండర్రా అని ప్రాధేయపడింది అందరి తల్లులని.

ఆ ప్రార్థనకి ఇన్నాళ్ళూ ఎవరూ చలించలేదు.

కానీ ఈనాడు సుమతి తన స్వంత కొడుకుని బలి ఇస్తేగాని వారిలో చైతన్యం కలగలేదు.

ఓ మంచిపని కోసం మనుష్యుల్లో చైతన్యం కలిగించడానికి ఇలాటి బలి అవసరమా! *


## ఆంధ్రభూమి గాంధిటెక్స్ బహుమతులు

## 2వ వారం ఫలితాలు

ఆంధ్రభూమి ఆడపడుచులకు — గాంధిటెక్స్ కాటన్ శారీస్ బహుమతి పథకంలో రెండవవారం కానుకలు.

ఆల్ కరెక్ట్‌గా వచ్చిన కూపన్లు 11. అందరికీ గాంధిటెక్స్ కాటన్ శారీస్ పంపిస్తున్నాం.

**సొల్యూషన్:**

**1–2, 2–4, 3–3, 4–6, 5–5, 6–1, 7–8, 8–10, 9–9, 10–7.**

**విజేతలు:**

1. పి. భవాని (తాడేపల్లిగూడెం), 2. ఎస్.కె. కుమారి (తిరుమల), 3. ఎస్. వాత్సల్య (నాగార్జునసాగర్), 4. వి. సుధ (సికింద్రాబాద్), 5. వై. సువర్ణల (మౌలాలీ), 6. ఎస్. సోమేశ్వరరావు (యూసఫ్‌గూడ), 7. పి.వి. లక్ష్మి (తెనాలి), 8. బి.జయలక్ష్మి (గుంటూరు), 9. ఎస్. నాగమణి (హైదరాబాద్), 10. ఎస్.ఎస్.వి. వర్మ (హైదరాబాద్), 11. ఎం. రాజేశ్వరి (పొద్దుటూరు).

(మూడవవారం ఫలితాలు వచ్చేవారం)